**9వ పాఠం** **ఆగష్టు 21-27**

# విశ్రాంతిని పొందుటకు ఆహ్వానము

**సబ్బాతు మధ్యాహ్నము :** **ఆగష్టు 21**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 1:1-31; నిర్గమ 20:8-11; నిర్గమ 16:14-31; ద్వితియో 5:12-15; కీర్త 92.**

**కంఠతవచనం : "కాబట్టి దేవుడు ఆ ఏడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను. ఏలయనగా దానిలో దేవుడు చేసినట్టియు సృజించినట్టియు తన పని అంతటి నుండి విశ్రమించెను" ఆది 2:3.**

దేవుడు భూమ్యాకాశములను నిర్మించెను అని ఒక ఊహా చిత్రమును మీ మనసులో ముద్రించుకోగలరా? ప్రయత్నించండి. అంతవరకు చీకటిగా ఉన్న చోట వెలుగు ప్రకాశించుట మొదలైంది. మొదటి పక్షులు ఆకాశములోనికి ఎగురుచున్నవి. ఆదాము తన మొదటి ఊపిరిని పీల్చుకున్నాడు. దేవుడు ఒక ఎముక నుండి తయారు చేసిన హవ్వ సజీవముగా నడచి వస్తుంది. నిజముగా వీటన్నింటిని దేవుడెలా సృజించాడో అర్థము చేసుకోలేము.

తరువాత దేవుడేమి చేసాడు? సముద్రములో అలలపై గెంతుతున్న తిమింగలమువలెను లేక అందమైన ఈకలతో అబ్బురపరచిన పక్షుల వలె మనలను ఆశ్చర్యపర్చే రీతిలో అది లేదు. దేవుడు మామూలుగా ఒక దినమును చేసాడు. అదే ఏడవ దినము. దానిని ప్రత్యేకమైన దినముగా నియమించాడు. మనుష్యులు విస్తారమైన పనులను కలిగి యుండకముందే దేవుడు ఒక ప్రత్యేక దినమును చేసి ఆ దినమున విశ్రాంతి తీసుకొనుటకు జ్ఞాపకముంచుకొనమని చెప్పెను. ఈ దినము మనము ఇతర దినాల్లో చేయుచున్న పనులను నిలిపివేసి ఆ సమయములో విశ్రాంతి ద్వారా వచ్చే దీవెనలను ఆనందించమని దేవుని ఉద్దేశము. దేవుడు వరములుగా సృష్టించిన పచ్చనిగడ్డి, గాలి, జంతువులు, నీరు మరియు తోటి మానవులు వీటన్నింటిని గూర్చి దేవునిని మహిమపర్చి వేడుక చేసుకోవాలని ఆయన ఉద్దేశము. ముఖ్యముగా యేసుతో మనము ఎక్కువ సమయాన్ని ఆనందముగా గడపాలని దేవుని ఉద్దేశము. ప్రతి మంచి బహుమతిని యేసే సృష్టించెను.

విశ్రాంతిని పొందుటకు సబ్బాతు ఒక ఆహ్వానమైయుంది. ఆదామవ్వలు పాపములో పడిన తరువాత ఈ ఆహ్వానము అంతటితో నిలిచిపోలేదు (ఆగిపోలేదు). ఆదామవ్వలు ఏదెనుతోటను విడిచి బయటకు వెళ్ళిపోయిన చాలా కాలము వరకు దేవుడు సబ్బాతు

దినమున విశ్రమించమని ఆహ్వానమును ఇస్తూనే ఉన్నాడు. అందుచేత ప్రతివారములో ఒక భాగముగా దేవుడు సబ్బాతును సృజించెను. కాలములో సబ్బాతు ఒక భాగమై యుంది. ప్రతి ఏడవదినమున దేవుడు విశ్రమించుటకు మనకిచ్చుచున్న ఆహ్వానమును గూర్చి మరొకసారి ఈ వారమంతా అధ్యయనము చేద్దాము.

**ఆదివారం** **ఆగష్టు 22**

## విశ్రాంతి దినమునకు ముందున్న మొదటి దినములు (ఆది 1:1-3)

భూమి మీద జీవము ఆరంభమైనప్పటి నుండి దేవుడున్నాడు. ఆయన మాటలు శూన్యములో నుండి అనేక విషయాలను ఉనికిలోనికి తీసుకొని వచ్చినవి. మొదట దేవుడు రాత్రి నుండి పగటిని వేరు చేసాడు. రెండవరోజున ఆయన పలుకగా ఆ మాటలు ఆకాశాన్ని నీటిని సృజించెను. మూడవదినమున దేవుడు ఆరిన నేలను, చెట్లను సృష్టించెను. ఆవిధముగా దేవుడు కాలమును ఆరంభించి మొదటి మూడు దినాలలో ఆరిన నేల కనిపించింది. తరువాత వచ్చిన మూడు రోజులలో దేవుడు అనేక విషయాలతో భూమిని నింపెను. నాల్గవదినమున పగలు వెలుగునిచ్చుటకు సూర్యుని మరియు రాత్రి వెలుగునిచ్చుటకు చంద్రుని సృష్టించెను. బైబిలు కాలములలో అనేక మంది ప్రజలు సూర్యచంద్రులను దేవుళ్ళనుకున్నారు. కాని బైబిలు మాత్రము సూర్యచంద్రులను దేవుళ్ళుగా చూపించలేదు. సూర్యచంద్రులు దేవుని యొక్క ఆధిపత్యం క్రింద ఉన్నవి.

5వ దినము మరియు 6వ దినమున ఏమి సంభవించినదనే విషయాన్ని మోషే వివరించాడు (ఆది 1:20-31) అందమైన భాషలో ఆయన వ్రాసాడు. దేవుడు సృజించిన చోటును పక్షులు, చేపలు మరియు భూమి మీద సంచరించే జంతువులతో నింపెను.

**దేవుడు తాను ప్రతిదినము చేసిన పనిని గూర్చి ఏమి చెప్పెను? (ఆది 1:1-31 చదువుడి).**

"దేవుడు భూమిని పరిపూర్ణముగా సృష్టించెను. అది జంతువులతో నిండియున్నది. దేవుడు ప్రతి దినము చేసిన సృష్టి" అది మంచిదని ఆయన చెప్పెను.

**దేవుడు సృజించిన వాటన్నిటికన్నా మానవులు ఏవిధముగా విభిన్నముగా ఉన్నారు (ఆది 1:26,27 మరియు 2:7, 21-24 చదువుడి).**

దేవుడు కిందికి వంగి నేలమంటిని తీసుకొని దానితో మానవుని నిర్మించెను. దేవుడు తన రూపములో అతడిని నిర్మించెను. ఈ క్రియ ద్వారా దేవుడు మనలను ఎంతగా

ప్రేమించుచున్నాడో మరియు మనతో సన్నిహితముగా ఉండాలని ఆయన కోరుకుంటున్నట్లు చూడగలము. ఆదాము యొక్క నాసికారంధ్రములలో దేవుడు తన ఊపిరిని ఊదెను. అప్పుడు ఆదాము సజీవుడాయెను. తరువాత ఆదాము యొక్క ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి దాని నుండి హవ్వను సృజించెను. వివాహము చేసుకున్న వారు ఎంత సన్నిహితముగా ఉండాలో చూపించే రీతిలో దేవుడామెను ప్రత్యేకమైన విధానములో సృజించాడు. ఒక భర్త మరియు భార్య హృదయములోను, మనస్సులోను మరియు దేహములోను ఒకటిగా ఉండాలి. మానవులకు దేవుడు వివాహమును ఒక వరముగా ఇచ్చెను.

దేవుడు సృష్టి ముగించిన తరువాత ఆయన సృజించిన యావత్తును చూచినపుడు చాలా మంచిదిగా నుండెను (ఆది 1:31).

భూమి మీద జీవితము ఏవిధంగా ఆరంభమైందో సూచిస్తున్న బైబిలు వివరణకు నేడు ఎక్కువ మంది ప్రజలు నమ్ముచున్న దానికి మధ్య చాలా వ్యత్యాసముంది. చాలా మంది ప్రజలు బైబిలు సత్యమును నమ్మలేదు. ఇట్టి పరిస్థితిలో ఏమి చేయాలి?

**సోమవారం** **ఆగష్టు 23**

## విశ్రమించమని ఆజ్ఞ (నిర్గమ 20:8-11)

భూమి మరియు ఆకాశము చాలా మంచిగా యుండవచ్చును (ఆది 1:31). అయితే అంతటితో దేవుని సృష్టి కార్యము అంతమునకు రాలేదు. ఆయన పని విశ్రాంతితోను మరియు ఒక ప్రత్యేకమైన దీవెనతో ముగిసియున్నది. దేవుడు ఏడవదిన సబ్బాతును ఆశీర్వదించెను.

“దేవుడు ఆ 7వ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను. ఏలయనగా దానిలో దేవుడు చేసినట్టియు, సృజించినట్టియు తన పని అంతటి నుండి విశ్రమించెను” (ఆది 2:3).

దేవుడు చేసిన యావత్తు సృష్టిలో లేక ఆయన చేసిన పనియంతటిలో సబ్బాతు ఒక భాగమైయున్నది. సబ్బాతుకు ప్రత్యేక స్థానమునిచ్చాడు. అందులో మనుష్యులు పనిచేయుట మాని ఒకరినొకరు కలుసుకొనవచ్చు. ఆ విధముగా వారిని సృజించిన సృష్టికర్తతో విశ్రమించవచ్చును.

అయితే విచారకరముగా పాపము వచ్చి భూమి మీదున్న జీవితాన్ని మార్చి వేసినది. దేవునితో ఇక ముఖాముఖిగా మాట్లాడుకోలేకపోయాము. పాపము మన జీవితాలను కష్టాల పాలు చేసింది. స్త్రీలు పిల్లలకు జన్మనిచ్చునపుడు ఘోరమైన బాధ అనుభవించవలసి వచ్చెను. పనిచేయుట కష్టమైపోయింది. స్నేహాలు తరచుగా చెడిపోతుంటాయి. అయినా సబ్బాతు

శాశ్వత కాలము నిలిచియుండు వాగ్దానముగా కొనసాగుతుంది. మనలను ఎవరు నిర్మించారో సబ్బాతు చూపిస్తుంది. దేవుడు మనలను నూతన పర్చబోవుచున్నాడని సబ్బాతు వాగ్దానము చేస్తుంది. పాపము భూమిమీద ప్రవేశించకముందే సబ్బాతు అవసరత ఉన్నపుడు ఇపుడది మనకు ఇంకా ఎక్కువ అవసరమైయుండాలి.

ఆదామవ్వలు పాపము చేసిన తరువాత ఐగుప్తు దేశములో దేవుడు తన బిడ్డలను బానిసత్వము నుండి విడుదల చేసెను.

**నిర్గమ 20:8-11 చదువుడి. సబ్బాతును గూర్చి ఈ ఆజ్ఞ మనకేమి బోధిస్తున్నది? అదెందుకంత ప్రాముఖ్యము? ఏవిధముగాను ఎప్పుడు మనము నిర్మింపబడినామనే విషయాన్ని గూర్చి సబ్బాతు ఎట్లు చూపిస్తున్నది?**

నిర్గమ 20:8-11లో దేవుడు మనలను నిర్మించెనని దానిని గుర్తుంచుకోవాలని తెలియజేయుచున్నది. నేడు అనేకులు ఆకస్మికముగాను ప్రకృతి పరమైన శక్తిచేతను భూమి మీద ఉద్భవించామని నమ్ముచున్నారు. అయితే దేవుడు మనలను సృజించినట్లు బైబిలు చూపుతుంది. మనకు స్నేహితుడుగా ఉండాలని దేవుడు కోరుచున్నాడు. ఈ వార్త విని ఇశ్రాయేలీయులు ఆశ్చర్యానికి గురై యుంటారు. బానిసలుగా బ్రతికారు. ఇశ్రాయేలీయులు పనికి రాని వారని ఐగుప్తీయులు భావించారు. దానిని దేవుడు లక్ష్యపెట్టలేదు. తన బిడ్డలను యధావిధిగా ప్రేమించాడు. ప్రతి సబ్బాతుదినమున ఆయన వారిని సృజించాడని జ్ఞాపకము చేసుకున్నాడు. ఆ విధముగా సబ్బాతు ఒక గురుతుగా ఇచ్చాడు. ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 281.

**మనలనెవరు సృజించారో జ్ఞాపకముంచుకొనుట ఎంత అవసరము?**

**మంగళవారం** **ఆగష్టు 24**

## నూతనమైన మరియు ఉత్తేజకరమైన మార్పులు (నిర్గమ 16:14-31)

చివరికి 40 సం॥ల తరువాత ప్రాచీన ఇశ్రాయేలీయులందరు చనిపోయారు. వారి పిల్లలు అరణ్య సంచారము విడిచారు. పిల్లలు తల్లిదండ్రులకు విభిన్నంగా ఉన్నారు. తల్లిదండ్రులు చేసే పొరపాట్లను చూసి వారికి విశ్వాసములేదని గమనించారు. అందుచే తల్లిదండ్రులు చనిపోయేవరకు ఆ పిల్లలు వారి వెంబడి అరణ్యములో సంచరించిరి.

దేవుడు వారిని అనేక విధాలుగా దీవిస్తున్నాడని ఈ నూతన గుంపునకు చెందిన ఇశ్రాయేలీయులు చూసారు. వారు నివసిస్తున్న శిబిరాల మధ్య ఆరాధన చేసుకొనుటకు పరిశుద్ధ గుడారము వారికుంది. ప్రతిరోజు మేఘమును చూస్తున్నారు. అందులో దేవుడు

నివాసముండి వారిని సంరక్షిస్తున్నాడని నమ్మారు. మేఘము ముందుకు సాగిపోయేటపుడు శిబిరాలలో ఉన్న ఇశ్రాయేలీయులు సామాన్లు సర్దుకొని వారు నివసించు స్థలము విడిచి పెట్టి మేఘమును వెంబడించు సమయము వచ్చిందని వారికి తెలుసు. పగటిపూట ఇశ్రాయేలీయులకు నీడను ఇచ్చేది, రాత్రివేళ ఆ మేఘము ప్రకాశవంతముగా ఉండి వారికి వెలుతురు మరియు వేడిమిని అందించేది. దేవుడు వారిని ఎల్లపుడు ప్రేమిస్తున్నాడని గుర్తు చేసుకొనుటకు మేఘము వారికి సహాయపడేది.

సబ్బాతు దినమున విశ్రమించుటకు జ్ఞాపకముంచుకొనవలసినదని ఇశ్రాయేలీయులకు ఇంకా ఇతర ఉదాహరణలు ఏమిటి? (నిర్గ 16:14-31 చదువుడి).

సీనాయి పర్వతము మీద దేవుడు పది ఆజ్ఞలను ఇవ్వక పూర్వమే ఏడవదిన సబ్బాతును పరిశుద్ధముగా గైకొనుటను గూర్చి ఈ వాక్యాలు ఏవిధముగా చూపిస్తున్నాయో మీరు గమనిస్తున్నారా?

నిర్గమ 16:14-31లో ఏమి సంభవించుచున్నది?

దేవుడు తన ప్రజలకు అరణ్యములో ప్రత్యేకమైన ఆహారమును అనుగ్రహించెను. ఈ ఆహారమునకు 'మన్నా' అని పేరు పెట్టారు. ప్రతి దినము దేవుడు ఆకాశమునుండి మన్నాను కురిపించేవాడు. ఇశ్రాయేలీయులు వారి వారి అవసరాలను బట్టి మన్నాను సమకూర్చుకునేవారు. అది మరుసటి రోజుకు పాడయ్యేది. అయితే శుక్రవారము నాడు ఆశ్చర్యకార్యము జరిగేది. శుక్రవారం ప్రోగు చేసుకున్న మన్నా మరుసటిరోజు సబ్బాతు వరకు పరిశుభ్రముగా ఉండేది.

అప్పటికే దేవుని ఆరాధించుటకు చట్టాలు లేవికాండము మరియు సంఖ్యా కాండాలలో వ్రాయబడి యున్నవి. అయితే ఇశ్రాయేలీయులు ఎవరైయున్నారు? ఎందుకు దేవుడు వారిని ఎన్నిక చేసుకున్నాడనే విషయాలను ప్రజలు జ్ఞాపకముంచుకోవాలని మోషే కోరుచున్నాడు. ఇపుడున్న ఈ జనాంగము వారి తల్లిదండ్రులు చేసిన పొరపాట్లను చేయకుండా ఉండాలని మోషే కోరిక. అందరూ ఒకచోట సమావేశం కావలసిందని మోషే పిలిచి మరొకసారి వారి చరిత్రను చెప్పాడు. అదే సమయములో దేవుడు వారికిచ్చిన ఆజ్ఞలను గూర్చి చెప్పెను (ద్వితియో5:6-22).

**బుధవారం** **ఆగష్టు 25**

## విశ్రాంతిని గైకొనుటకు మరొక కారణము (ద్వితియో 5:12-15)

యోర్దాను నది తూర్పు తీరమున ఇశ్రాయేలీయులు మకాం పెట్టారు. బాషాను

రాజుకు మరియు అమోరీయుల ఇద్దరు రాజులకు చెందిన భూమిని ఇశ్రాయేలీయులు యుద్ధములో గెలిచిరి. బ్రహ్మాండమైన యుద్ధములో ఇశ్రాయేలీయులు గెలిచిన తరువాత సీనాయి యొద్ద వారి తల్లిదండ్రులతో దేవుడు చేసుకొనిన నిబంధనను జ్ఞాపకముంచుకొనమని మోషే వారికి చెప్పెను. ఆ దినమున అక్కడ జరిగిన ఒప్పందము కేవలము వారి తల్లిదండ్రులకు చెందినది మాత్రమే కాదు. ఆ ఒప్పందము వీరికి కూడా చెందుతుంది. అప్పుడు మరొకసారి పది ఆజ్ఞలను వారికి చెప్పెను.

**సబ్బాతు ఆజ్ఞలను గురించి నిర్గమ 20:8-11 మరియు ద్వితి 5:12-15 మనకు ఏమి చూపిస్తున్నాయి? ఏవిధముగా ఈ రెండు పుస్తకాలలోని వాక్యములు వేర్వేరుగా ఉన్నవి?**

నిర్గమ 20:8లో "జ్ఞాపకముంచుకొనుము" అనే మాటతో సబ్బాతు ఆజ్ఞ ఆరంభమైంది. ద్వితియో 5:12 'ఆచరించుము లేక గైకొనుము" అనే మాటతో ఆరంభమైంది. నిర్గమ 20:8లో ఇశ్రాయేలీయులతో దేవుడు 'మీరు ఒకప్పుడు బానిసలుగా బ్రతికినట్లు జ్ఞాపకముంచుకొనుడి' అని చెప్పెను. ఈ క్రొత్త గుంపునకు చెందిన ఇశ్రాయేలు జనాంగమును అరణ్యములో 40 సం॥లు నడిపాడు. వారు అరణ్యములో స్వతంత్రులుగా బ్రతికారు. వారి తల్లిదండ్రులను దేవుడు బానిసత్వము నుండి స్వతంత్రులనుగా చేసాడు కాబట్టి ఈ నూతన ఇశ్రాయేలు గుంపు కూడా స్వతంత్రులయ్యారు. వారిని మరియు వారి తల్లిదండ్రులను బానిసత్వం నుండి దేవుడు విడుదల చేసాడని వారు గుర్తుంచుకొనే విధముగా సబ్బాతు ఆజ్ఞ సహాయపడుతుంది (ద్వితి 5:15 చదువుడి).

ఏ దేవుడైతే ఇశ్రాయేలీయులను బానిసత్వము నుండి విడదుల చేసాడని గుర్తు చేసుకొనుటకు సబ్బాతు సహాయపడుతుందో ఆ దేవుడే ఈ భూమిని వారి కొరకు యుద్ధములో జయించి యిస్తాడని కూడా అది గుర్తు చేస్తుంది. (ద్వితి 5:15) ముందుగా దేవుడు వారిని సృష్టించెనని సబ్బాతు ఆజ్ఞ వారికి గుర్తు చేస్తుంది (ద్వితి 5) ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులను బానిసత్వమునుండి విడుదల చేసి అనేక రీతులలో వారిని నూతన ఇశ్రాయేలుగా మార్చెను (యెష 43:15 చదువుడి).

ఇశ్రాయేలు యొక్క నిర్గమము వృత్తాంతము ఒక పద చిత్రముగ పాపము నుండి విమోచింపబడుదుమనుటకు సహాయపడుతుంది. యేసు మనలను రక్షించుటకు చేసిన పనిని వివరించుటకు సబ్బాతు ఒక పద చిత్రముగ సహాయపడుతుంది.

**యోహాను 1:1-13 చదువుడి. యేసు మనలను సృజించెను మరియు రక్షించబోవుచున్నాడని ఈ వాక్యాలు మనకు ఏమి బోధిస్తున్నాయి?**

గురువారం ఆగష్టు 26

## సబ్బాతును గైకొనుట లేక ఆచరించుట (కీర్తనలు 92)

సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుడని దేవుడు తన ప్రజలకు ఆజ్ఞాపించియున్నాడు.

**సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు మనము ఏమి చేయవలెను (కీర్త 92, యెషయ 58:13 చదువుడి).**

మనము సబ్బాతును గైకొనుచున్నామంటే దేవుడు ఈ భూమిని దానిలోని సమస్తమును మరియు మనలను సృష్టించినందుకు ఆయనను కొనియాడుచున్నామని అర్థము. దేవుడు మన రక్షకుడుగా ఆయన చేసిన కార్యమును బట్టి కూడా మనము ఆయనను కొనియాడుచున్నాము. అందుచేత సబ్బాతు అనునది ఒక ఆనందభరితమైన సమయమై యున్నది. మనము ప్రభువునందు ఆనందించాలి. సబ్బాతు దినమున చీకటి తలంపులు మరియు వ్యాకులమైన మనస్సుతో గడిపే సమయము కాదు.

సబ్బాతును జ్ఞాపకము చేసుకొనుట కంటే ఇంకా ఏమి అర్థాన్నిస్తుంది? మనము ఏడవదినమును జ్ఞాపకము చేసుకొనుట కాదు. వారములోని అన్నిరోజులలోను మనము సబ్బాతు దినమును జ్ఞాపకముంచుకోవాలి. సబ్బాతు కొరకు వారమంతయు సిద్దపడియుండాలి. మనము ముందుగానే ఒక ప్రణాళికను వేసుకున్నట్లయితే సరియైన సమయానికి మనము చేస్తున్న పనిని ఆపి వేస్తాము. అప్పుడు సబ్బాతు వచ్చినపుడు దానిని మనము పరిశుద్ధముగా ఆచరింపగలుగుతాము. శుక్రవారమునాడే మనము సబ్బాతు కొరకు సిద్దపడవలసియున్నాము. (మార్కు 15:42). అప్పుడు సబ్బాతు అంటే ఇంకా ఎక్కువ ఆనందిస్తాము.

**సబ్బాతును ఆచరించే విషయములో లేవి 19:3లో ఏ ప్రాముఖ్య భాగమును అది మనకు చూపిస్తుంది?**

సబ్బాతు సమయము కుటుంబమునకు చెందిన సమయము. సబ్బాతును ఆచరించడమంటే మన కుటుంబాలతోను, స్నేహితులతోను సమయము గడుపుటమని అర్ధము. మనతో పనిచేయుచున్న వారందరికి పని నుండి విశ్రమించడము అనే అర్ధము అందులో ఉన్నది. ఏ జంతువులతో పనిచేయిస్తున్నామో వాటికి కూడా ఆ దినమున విశ్రాంతినివ్వాలి (నిర్గ 20:8–11) మరియు సబ్బాతు కుటుంబము ఒక దానికొకటి కలిసి ఉంటాయి.

మన సంఘ కుటుంబముతో కలిసి దేవునిని ఆరాధించడం సబ్బాతును ఆచరించుట అని కూడా అర్ధముంది. యేసు భూమి మీదున్నపుడు ఆయన మనుష్యులతో కలిసి దేవుని ఆరాధించేవాడు. యేసు ఆ దినాన ప్రార్ధన కార్యక్రమమును నడిపించాడు (లేవీ 23:3; లూకా 4:16; హెబ్రీ 10:25).

వారమంతటిలోను విస్తారమైన పనిని కల్పించుకొంటాము. చాలా వేగముగా జీవితము సాగిపోవుచున్నది అనిపిస్తుంది. అయితే మన హృదయాంతరాలలో యధార్ధమైన సబ్బాతు విశ్రాంతిని అనుభవించాలనే కోరిక ఉంటుంది. మన వ్యాపారములను, పనులను సబ్బాతు సమయానికి ముందుగానే నిలిపివేయుటకు జ్ఞాపకముంచుకోవాలి. దేవునితో సమయం గడుపుటకు సిద్దపడాలి. ఆవిధముగా చేసినపుడు దేవునితో మన స్నేహము బలముగా ఎదుగును. అపుడు యధార్ధమైన సబ్బాతు విశ్రాంతిలోనికి ప్రవేశించి దేవునితో గడపగలము.

**సబ్బాతు విశ్రాంతిని గురించి నీ అనుభవమేమిటి? మరియు సబ్బాతును గైకొనుట ద్వారా పొందే దీవెనలేమిటి?**

**శుక్రవారం** **ఆగస్టు 27**

## అదనపు అధ్యయనము

“దేవుడు భూమ్యాకాశములు సృజించెనని జ్ఞాపకముంచుకొనుటకు ప్రజలకు సబ్బాతును దేవుడనుగ్రహించెను. ఆయన చేసిన పనియంతటిలోను మనము ఆయనను చూచుటకు వీలుగా సబ్బాతునిచ్చెను. అదొక ఆహ్వానమైయుంది. ప్రకృతిలో దేవుని యొక్క మహిమను చూచుటకు సబ్బాతు ఆహ్వానిస్తుంది. పరిశుద్ధ విశ్రాంతి దినమున, వేరే దినములకన్నా ప్రకృతిలో దేవుడు మన కొరకు హృదయమునకు సమీపముగా వచ్చినపుడు యేసు నిజమైనవాడని ఆయనే మనకు చూపును. తన యొక్క ప్రేమ, శాంతిని గూర్చి యేసు మన హృదయాలతో మాట్లాడును” –ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుటలు 25,26.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. దేవుడు భూమ్యాకాశాలను కొన్ని లక్షల సంవత్సరాలకు పూర్వమే సృష్టించెనని కొందరు క్రైస్తవులు నమ్ముచున్నారు. అటు తరువాత మనము చూసే చెట్లు జంతువులు వాటంతటవి కొన్ని వేల సంవత్సరాల కాలములో అభివృద్ధి చెందినట్లు, దేవుడు వాటిని అనుమతించెనని నమ్ముతున్నారు. విచారకరమైన విషయమేమంటే కొంతమంది సెవెంతుడె ఎడ్వంటిస్టు సంఘ సభ్యులు కూడా ఆవిధముగానే నమ్ముతున్నారు. ఈ విధమైన అబద్ద బోధలు సెవెంతు డే ఎడ్వంటిస్టు బోధలకు వ్యతిరేకమని సబ్బాతు ఏవిధంగా చూపిస్తుంది?

2. మనము ఏ దినమును పరిశుద్ధముగా ఆచరిస్తున్నామా లేదా అని నిజముగా దేవునికి ఆసక్తిలేదనియు మనము ఏ దినమునైనా ఎన్నుకొనవచ్చునని కొందరు వాదిస్తారు. వారములో ఒకరోజు విశ్రాంతి దినముగా ఆచరించాలి. అవునా? అనే వారు కూడా ఉన్నారు. అట్టి వారికి నీవేమి చెపుతావు? కొంతమంది అంటారు. యేసే స్వయంగా మన సబ్బాతు. విశ్రాంతి కాబట్టి ఏ దినమును కూడా విశ్రాంతి దినముగా ఆచరించనవసరము లేదని అంటున్నారు. వీరికి నీవిచ్చే జవాబేమిటి?

3. సబ్బాతును పరిశుద్దముగా ఆచరించుట వలన దేవుడు మనలను పాపము నుండి విడుదల చేసెనని జ్ఞాపకముంచుకొనుటకు ఎట్లు సహాయపడుతుంది?

4. సబ్బాతును గైకొనుటకు ఈ రెండు వేర్వేరు కారణములను గూర్చి ఆలోచించుడి.

   1. ఏడవ దిన సబ్బాతును గైకొనుట ద్వారా యదార్ధముగా, మన మంచి ప్రవర్తన ద్వారా పరలోకమునకు మార్గమును మనమే సిద్దము చేసుకొనునట్లుగా ఉంటుంది.

   2. ఏడవ దినమున మనము విశ్రమించినపుడు మనంతట మనము ఏవిధముగా కూడా రక్షించుకొనలేమని చూపిస్తున్నాము. మనలను రక్షించుట కొరకు యేసును నమ్ముకున్నాము. ఎందువలన మొదటి భావము తప్పు రెండవ భావము ఎందువలన తప్పు కాదు?

❖❖❖